# నూతన దీపాలు

## ఒక క్రొంగొత్త కాంతి చైతన్య ధార

సంచిక: 10 ప్రతి: 2

జులై - 2023

ఆరోదర్శన్ ట్రస్టు

హైదరాబాద్

# నూతన దీపాలు

ఒక క్రొంగొత్త కాంతి చైతన్య ధార

ఆరోదర్శన్ ట్రస్టు
హైదరాబాద్

# విషయ సూచిక

| సంచిక :10 | జులై - 2023 | ప్రతి - 2 |
|---|---|---|


విషయము — పుట

ముందుమాట 4

**మొదటి భాగం - కీ.శే.ప్రొ॥ మధుసూదన్ రెడ్డి గారి ఆంగ్ల రచనలకు అనువాదాలు**

1. భౌతిక పరిణామ చైతన్యము 6

   అనువాదం: శ్రీమతి కవితా రెడ్డి

**రెండవ భాగం - అనువాదాలు, రచనలు**

సత్య ధర్మం - రచన - శ్రీమతి సునీత శేఖర్ 12

2. భారతీయ స్ఫూర్తి పునరుద్ధరణ. 17

   అనువాదం - శ్రీమతి పద్మశ్రీ

**3.** అంచరవు మూడు అంచలు 19

   రచన – శ్రీ ఉప్పు రాఘవేంద్ర రావు

4. మీకు దైవం కోసం యోగా కావాలా.... 23

   అనువాదం – శ్రీమతి నీల

5. ఒక నిజమైన స్నేహితుడు 25

   అనువాదం - శ్రీమతి వాణి

6. ఆకాంక్ష 27

   అనువాదం - శ్రీమతి **క్షితిజ**

## ముందుమాట

దీనిలో కీ.శే.ప్రొ॥ మధుసూదన్ రెడ్డి గారు ఆంగ్లములో వ్రాసిన పుస్తకాలనుండి ఎంపిక చేసిన వ్యాసాలకు తర్జుమాలను ప్రచురిస్తున్నాము.

ప్రొ॥మధుసూదన్ రెడ్డిగారు 'ఇది సృజనాత్మకత ద్వారా సంభవించే సంఘటనలను తయారు గావించే చైతన్యము. న్యూటన్ మహాశయుని ప్రపంచ ఆవిష్కరణలకు అతీతముగా మనమిపుడు ఉన్నాము. మేను పొరను మూసలో దాచలేము. మన గుర్తింపు దేహ సరిహద్దులను దాటి పొంగి పొర్లుచున్నది. ప్రాథమికమైన సూచన వ్యవస్థ భౌతికమైనది కాదు. అసాధారణమైన విశ్వము ఇది. హర్షాతిశయము, చైతన్యము, అనంతమైన ఉనికితో ఈ జగత్తు నెలకొన బడినది." అంటారు ప్రొ॥రెడ్డిగారు

సత్యం అనేది మానసిక నిర్వచనంకు అందనిది, సత్యంలో జీవిస్తేనే పొందగలిగేది. అదొక అంతఃస్ఫూర్తి, అంతర్వివేకం. సత్యానికి తనను తాను సంపూర్ణంగా అర్పించుకున్న వ్యక్తికి, సత్య జీవితాన్ని ఆకాంక్షించే వ్యక్తికి చేయవలసినదేమిటో ప్రతి క్షణము తెలుస్తూవుంటుంది. "మనసు నిశ్శబ్దమైనపుడు ఆ నిశ్శబ్దస్వచ్ఛతలో సత్యం తెలుసుకునే భాగ్యం కలుగుతుంది" అంటారు శ్రీఅరవిందులు.

సత్యం యొక్క క్రియాచరణను అసత్యం అడ్డుకోవడం వలన ఈ ప్రపంచం అంతటా అసమగ్రత, అస్తవ్యస్తత వ్యాపించాయి. ఇలాంటి అల్లకల్లోల పరిస్థితుల్లో చాలామంది వ్యక్తులు  సంఘర్షణాత్మక శక్తులచేత తోలుబొమ్మల్లా నడపబడతారు. అంటారు సునీతగారు.

ప్రజల మనస్సు, స్వభావం మరియు అభిరుచులను పెంపొందించడానికి, పురాతనమైన నిగ్రహాన్ని, బలమైన ఆర్యుల పాత్ర, ఆర్యుల ఉన్నత దృక్పథాన్ని తిరిగి పొందడం, భూ సంబంధమైన జీవితాన్ని అందంగా మరియు అద్భుతంగా

మార్చిన భావనలు, ఆధ్యాత్మిక అనుభవాల సాక్షాత్కారాలు, ఆకాంక్షలు భూమి పై ఉన్న ప్రజలందరి జీవితంలో అత్యంత లోతైన హృదయం, లోతైన ఆలోచన- మరియు అత్యంత సున్నితత్వం కలిగివుండడం అత్యవసరమైనది మరియు ముఖ్యమైనది. అంటారు శ్రీమతి పద్మశ్రీ గారు. ‘

ఈశోపనిషత్తు జగత్తు సర్వం ఈశ్వర మయం అని చాటింది. జగత్తు ఎలా ఏర్పడిందో అందులో ఈశ్వరుడు ఎలా వచ్చాడో తెలీదు. ‘ఇదం’ అనే పదం ఇదివరకే ఉన్నదన్న అర్ధం తో సమస్య మరింత జటిలమై కూచున్నది. ఇల్లు కట్టుకుని ఆ తరువాత ఇంటి యజమాని గృహప్రవేశం, మరి యజమాని కదా ఇల్లు కట్టించాడు. యజమానే లేకపోతే ఇల్లు ఎలా తయారవుతుంది? ఇలాంటి చిక్కు ప్రశ్నలు అడ్డు తగులుతూనే ఉంటాయి. అంటారు శ్రీ రాఘవేంద్ర రావు గారు.

తరగతిలో ప్రథమ స్థానంలో వచ్చి అత్యంత ప్రతిభావంతులైన వారు కూడా చెడు స్నేహం చేయడం వలన చెడు అలవాట్ల బారిన పడతారు. ఇలాంటి స్నేహం ఒక అంటువ్యాధి లాంటిది. వీరు మీ స్నేహితులు కాదు, శత్రువులు.‘ అని అంటారు శ్రీమతి వాణిగారు.

వీరందరూ వ్రాసిన ఈ వ్యాసాలు చదివి మరిన్ని వివరాలు తెలుసుకుంటూ కొంత సమయాన్ని శ్రీ మాతా అరవిందుల చరణ సన్నిధిలో !!!!!!!



# భౌతిక పరిణామ చైతన్యము

నవీన భౌతికశాస్త్రము విశ్వంలో దృగ్విషయమైన పరిణామ సిద్ధాంతముగా గోచరిస్తున్నది. దీని అన్వేషణ కడవరకు, స్వీయ-ఉత్తేజితమైన పరిమితమైన పరిధిలో ఉండే ప్రదేశమును గురించి మాత్రమే ఆలోచన చేయగలదు. అకస్మాత్తుగా నిష్క్రమించి శూన్యప్రదేశ ఫలితంతో, విశ్వం స్వీయ ప్రయోజనకర కారణముల ద్వారా వైజ్ఞానిక భౌతిక శాస్త్రము ప్రతిదానిని వివరించును. మహోన్నతముగా నిర్వహించే హేతువేమీ లేకుండానే ఫలాల అవకాశములను పరిణామ భౌతికశాస్త్రము చూస్తూ వుంటుంది. ఊహించిన భావ జాలములు తక్షణమే ప్రవేశించేలా ఉంటాయి. ద్రవ్యోల్బణ దృష్టాంతము నిరంతరం భౌతిక విశ్వమును స్వస్థత సమకూరేలా ఉంటుంది. ఇది ఫ్రిజ్ యొక్క శీతలము నుండి క్రమముగా ఆవలికి వెడలినట్లుగా వుండును. ఈ కార్యకలాపములు అన్నియూ సులభమైన వాటి నుండి క్లిష్టమైన వాటికి, ఏకత్వం నుండి బహుళత్వానికి మరలే చర్యలుగా వుంటాయి.

వైజ్ఞానిక శాస్త్రము నమూనాలను సృష్టించి నిరంతరం పరిపూర్ణతను చెందిస్తూ, విశ్వంలోని అసంఖ్యాక వస్తువులకు ఖాతాలు తెరుస్తుంది. న్యూటన్ యొక్క నాలుగు గోడల తరగతి గదిలోని శాస్త్రము నుండి ఆధునిక శాస్త్రము సుదూర ప్రయాణమును కొనసాగించినది. న్యూటన్ నేత్రముల ద్వారా ప్రస్తుత విశ్వమును ఇప్పుడు వీక్షించజాలదు.

ఇది సృజనాత్మకత ద్వారా సంభవించే సంఘటనల తయారు గావించే చైతన్యము. న్యూటన్ మహాశయుని ప్రపంచ ఆవిష్కరణలకు అతీతముగా మనమిపుడున్నాము. మేను పొరను మూసలో దాచలేము. మన గుర్తింపు దేహ సరిహద్దులను దాటి పొంగి పొరలుచున్నది. ప్రాథమికమైన సూచన వ్యవస్థ భౌతికమైనది కాదు. అసాధారణమైన విశ్వము ఇది. హర్షాతిశయము, చైతన్యము, అనంతమైన ఉనికితో ఈ జగత్తు నెలకొనబడినది.

అయితే న్యూటన్ విశ్వము స్థలం-కాలం, ఇంకా పదార్థ మాతృక నిరంతరముగా ఉండిన స్థల కాలాలు “ఐన్‌స్టీన్”వి ఈ కాలంలో నిరపేక్షము కాని ఆహ్లాదము కాని ఏ విధంగా ఎచ్చట మనలేదు. మునుపటి స్థిరత్వంతో గుర్తించబడినదే, కాగా తదుపరి వాటిని అనంతమైన వాటిగా గుర్తించి వర్ణించటం జరిగినది. ఇక శ్రీ అరవిందులు విశ్వమును వ్యూహాత్మకమైన సంపూర్తిగా నూతన వ్యాకరణమును పరిచయమందించారు. అహంభావ పూరితమైన పురాణమును గుర్తించి, ఎవరైనా విశ్వ బాంధవ్యాన్ని ధ్యానంలో అనుభవించవచ్చును. ఒక విశ్వ వ్యక్తిత్వమును మరియు

విభిన్న, అసంఖ్యాకమైన ఏకత్వమును, ఐన్‌స్టీన్ యొక్క **E = MC²** సూత్రమును వర్ణించినట్లయితే, శ్రీ అరవిందుల పరిణామ వ్యాకరణమును సమీకరించడం ద్వారా ఉండే సారాంశం **C = EC** (ఎక్కడైతే **C** సూచించబడునో అచ్చట అనంతమైన వైవిధ్యముతో, మృదుత్వముగా, స్వేచ్ఛగా చైతన్యము నెలకొని ఉంటుంది).

ప్రత్యక్షముగా "పదము"ను, దృశ్యమానమైన చైతన్యమును మరియు "ఓమ్" ప్రణవనాదమును, ప్రాథమికమైనవిగా గుర్తిస్తే, అది విశ్వరూపమును సృజించి సంపూర్ణమైన వ్యవస్థను పెంపొందించును. శ్రీ అరవిందులు విభిన్న వ్యాకరణ శాస్త్రాలను పరిపూర్ణముగా, సమస్తాన్ని కలుపుకుపోయే సమగ్ర జీవ శాస్త్రమును అందించారు. వారి సత్య వ్యాకరణము వైదిక అనుభవమునకు పునాదిగా వున్నది. వాటి దృష్టికోణము ఇప్పటి వరకు వెలువడని రహస్యాలపైన, స్వీయ ఏకైక పరిచయాలు నెరవేరగలవని వారికి దృగ్గోచరమైనది, సత్యవిషయాన్వేషణ మానసికమైన పెట్టుబడి సదతుల భావోద్వేగాలను కలిగి వుంటారు. ఈ సమయంలో వానిని చైతన్యవంతముగా తొలగించవచ్చును. లేక అధిగమించ వచ్చును. ఈ చైతన్యముతో బంధనాలలో చిక్కుకోకుండా కర్మలను ఆచరించాలి. అదే "నిష్కామకర్మ". కేవలం ఇది నిరర్థకమైన భావన కాదు. అది అనంతమైన వాటికి విశ్వ ఏకత్వ అనుభవమునకు దోవతీయును.

శాస్త్రీయ తత్త్వశాస్త్రము పూర్ణత్వములోని పార్శ్వములను మాత్రమే చూడగలిగినది. కానీ ఆధునిక విశ్లేషణాత్మక శాస్త్రము. అలాగే విజ్ఞాన తత్త్వ శాస్త్రము భాగాలలోని (కణాలలో) సమస్తమును వీక్షించినది. ఉపనిషత్తులు స్పష్టంగా వాటి ప్రకటనలో మనస్సు ఎల్లప్పుడూ విభజించి, పార్శ్వములుగా మాత్రమే చూడగలదని పేర్కొన్నాయి. ఇతర తలాలలోని సమస్తాన్ని, మనస్సుకు ఆవలిగా ఉన్న దానిని మనస్సెప్పుడూ నియంత్రించలేదు.

ఏకతారూపం పైన మాత్రమే, భౌతిక విజ్ఞాన శాస్త్రం దృష్టిని కేంద్రీకరిస్తాయి. అయితే ఆధ్యాత్మిక శాస్త్రము ఏకత్వమును గ్రహించును. భిన్నత్వం నిరూపించేది ఏకత్వం యొక్క వైవిధ్య వ్యక్తీకరణములను మాత్రమే. లక్ష్యాన్ని సాధించే దిశలో అసమానతలు, అననుకూలతలే ఉన్నాయి. నిజమైన వ్యక్తిగత ఆత్మానుభవ స్థాయిలోనే పరిపూర్ణమైన ఐక్యత ఉన్నది.

II

20వ శతాబ్దమును చూస్తూ వుంటే, గణిత, భౌతిక శాస్త్రములు రెండూ ఉన్నతోన్నతమైన సిద్ధాంతాలపై ఆవిర్భావంగా వున్నది. క్వాంటమ్ సిద్ధాంతం, సాపేక్ష సిద్ధాంతాలులాగే ఇవి కూడా ఉన్నవి. అయితే ముందున్న ఒప్పందాలన్నీ సూక్ష్మమైన దృగ్విషయములే. తదుపరి వాస్తవమైన

పరమాణువు, ఉప పరమాణువుల యొక్క సూక్ష్మ ప్రక్రియలపై దృష్టిని సారించింది. ఉప పరమాణువు ప్రపంచంలోని విచిత్రమైన వాటిని భౌతిక శాస్త్రముతో భర్తీ చేయబడినది. మతపరమైన సాధారణ సూత్రాల నుండి క్వాంటం సిద్ధాంతం యొక్క దివ్య వెలుగు గణనీయమైన మార్పును రూపొందించినది. దాని ప్రాముఖ్యతను, యోగ్యతను కోల్పోయినది. "అనిశ్చితమైన బంధాల"ను హైసన్‌బర్గ్ ఆవిష్కరించారు. తేలికైన లేక నిర్ణయాత్మకమైన పథకాలతో పంపిణీ చేస్తుంది. హైసన్‌బర్గ్‌ను సమర్థించే బోర్, ఆతని పరిపూర్ణమైన సూత్రమును ముందుంచి, కారణజన్ముని యొక్క తిరస్కరించబడిన సిద్ధాంతము కొరకు ప్రత్యామ్నాయ న్యాయమును నింపివేసాడు. సమస్త అనిశ్చిత వాదము మరియు కారణజన్ముని మతవాదము మధ్యన ఒక విధమైన రాజీలాంటి ధోరణి ఇది.

అయితే ఈ తీవ్రమైన ముగింపును కనుగొన్న ప్లాంక్ మరియు ఐన్‌స్టీన్‌లను అడ్డుకునేది దివ్య ప్రకృతిలోని ప్రాథమికమైన అనిశ్చిత వాదమును ఏ విధముగాను గ్రహించలేని వారు, చూడలేని వారు మాత్రమే అడ్డగించెదరు.

ప్లాంక్ ప్రశ్నలు, న్యూటన్ ప్రాథమిక నమ్మకాలు, నిరంతర ప్రకృతిలో సంభవించే మార్పులే అన్ని. బోర్స్ క్వాంటమ్ సిద్ధాంతం సంభావ్యత పరిశీలనలను పరిచయం చేసినది. హేతుబద్ధమైన చట్టం ఏమీ లేకపోవడం వలన ధృవీకరించే సాక్ష్యం అందించడంలో విఫలమైనది. పిమ్మట ఐన్‌స్టీన్ సంభావ్యతా గుణకాల విద్యను చేపట్టాడు. బోహర్ పరిమాణు సిద్ధాంతాన్ని పరిచయం చేసాడు. గుణకాల చొరబాటు ఆవశ్యకమైనదేమీ కాదు దాని అర్థం కారణాత్మకమైన చట్టం అంతర్లీనంగా లేకపోవడం వలన ఒక ముగింపునకు వచ్చాడతను. కానీ ఆధునిక పద్ధతుల గురించి క్వాంటమ్ మెకానిక్సు మాట్లాడే సంభావ్యతలు, సిద్ధాంతపరంగా (లెక్కించ) గణించబడే సంభావ్యతలు కలిగి ఉండేదైనా, కారణజన్ముని కఠినమైన చట్టాలు లేకపోవడాన్ని ఖండించే అవసరమేమీ లేదు. ఒకే దిశగా గ్రహించే హైసన్‌బర్గు కనిపెట్టిన "అనిశ్చిత సంబంధాలు" వంటిదే ఇది. కాఠిన్యమైన కారణాత్మకతతో చట్టములో శంకలు రేకెత్తేలా సాధారణ స్థాయికి కొనివచ్చాయి.

క్వాంటమ్ సిద్ధాంతం ప్రకారం ఈ జగత్తు సాధారణ ప్రవర్తనను వెల్లడించుటకు అణువులు (స్వల్పభాగాలు), క్షేత్రము ఈ రెండింటి ద్వారా ప్రపంచం తయారుకాబడినది. కణాలు (చిన్న భాగాలు) వాటి తరంగ అంశాలను కలిగి వున్నది, "తరంగాలు" స్వల్ప భాగాలుగా ప్రవర్తించును. అదే పదార్థముగా ఈ ప్రపంచం తయారు కాబడినది – "క్వాంటమ్ అంశాలు" క్వాంటమ్ ఎంటిటీలనే క్వాంటమ్ సిద్ధాంతము సూచిస్తుంది. "క్వార్క్" అలాంటి ఒక ఎంటిటీయే, పరస్పర చర్యలన్నియూ దృఢమైనవి. "అణువులు" (కణాలు) సత్యమైన ప్రాథమిక కణాలుగా కూర్చి క్వార్కుగా పిలుస్తూ, క్వాంటమ్ సంఖ్య "జిహ్వ" ద్వారా విశిష్టతను తెలియజేస్తున్నారు.

ఆధునిక భౌతికశాస్త్రము ఆత్మను గుర్తించే స్థాయికి దరిచేరినది. పదార్థ అణువు యొక్క సంక్లిష్ట నిర్మాణంలో "సారథి" యొక్క పదవుల ఉనికి కలదు. "కణాలు" గణిత పాయింట్స్ "చోదకుడి"లో ఉన్నాయి. అయితే అవి నిర్మాణాత్మకముగా లేవు. నల్లటి ఖిలాలా వున్నాయి[1]. అగోచరమైన స్థలము వాటిలో ఇమిడి ఉంది. కాలాన్ని చేస్తే సమీప భవిష్యత్తులోని విశ్వంలో వాటి పాత్రలను మార్చుకునేలా వున్నాయి. అచ్చట కాలము తిరోగమనం వైపుగా ఉన్నది. వ్యక్తిగతమైన సమస్త కణాలు స్మృతిపథంలో మెదులుతూ వ్యవస్థీకృత సమాచారం అందిస్తుంది. మానసికమైన సంపదలను ఈ అణువులు వెల్లడిస్తాయి. ఆధునిక భౌతిక శాస్త్ర ప్రకారము, గుర్తించాల్సిన ప్రపంచాన్ని వదలి, గమనించకూడని సూక్ష్మ విశ్వాన్ని మనస్సు గుర్తిస్తుంది.

III

అపూర్వమైన ఆధ్యాత్మిక విప్లవం యొక్క పరిమితమైన ఈ జగత్తు ప్రస్తుతము ఉన్న స్థితి. అది మన జీవితాన్ని భావాలను, గాఢమైన పునాదులను, మన వ్యవస్థలను, విలువల స్థాయిని, మతాలను, తత్వాలను, ఇప్పటి వరకు సృష్టించిన వాటన్నింటినీ, సాధించిన వాటన్నింటినీ సంఘర్షణాత్మకముగా చూసి అది గజగజలాడుచున్నది. అత్యంత నాణ్యమైన మరియు చైతన్య సంభావ్యతా శక్తి అనేది విప్లవాత్మకమైన చైతన్య పురోగమనం.

చైతన్యము మరియు భౌతిక విశ్వము సన్నిహితముగా ఒకదానితో ఒకటి కలిసిపోయినది. ఎందుకంటే చైతన్యమే భౌతిక విశ్వముగా అనుభవం కలుగును, అన్వయించబడును. ఎందుకనగా ఇది భౌతిక విశ్వమయినందు వలన. చైతన్యమును లక్ష్య పెట్టుటకు, బాహ్యీకరించుట కొరకే విశ్వము ఏర్పడినది.

విషయము, వస్తువు రెండు సారంలో ఏకమే అనేది తుది సత్యము. విశ్వము అనేది చైతన్యము పని చేయు ఒక విధానము. ఇది చైతన్య విభజన కాకుండా, విషయమును, వస్తువును తాత్కాలికముగా వేరుపరచే భావన, అది అసత్యానికి మూలం. దివ్యసత్యంలోని సార "లక్ష్యము"ను వేదాంతం నొక్కి వక్కాణించింది. ఒక విధంగా ముగింపు దిశగా క్వాంటమ్ భౌతిక శాస్త్రము స్పష్టంగా కదులుతున్నది. హైసన్‌బర్గ్ "అనిశ్చిత సూత్రాలు" తెలియకుండానే సత్యంలోని ముఖ్యాంశాలను నిజమైన ప్రకృతి అంచనాతో ఎరుక కలిగి పాత్రను పోషించుచున్నది. "అది కేవలం పరిశీలన చర్య ద్వారా గమనించి పరిశీలకుడిని మారుస్తుందని" గ్రహించారు.

ఆతని గణితశాస్త్ర నిబంధనల వలన విషయ సత్యమును తగ్గించడమే అని మనకు తెలియ వచ్చినది. ప్రకృతి పదార్థ అణువులకు సమానంగా ఈ నిబంధనలు వర్తించజాలవు. వారి యొక్క

ప్రకృతిని పరిశీలించే జాగృతికి మాత్రమే వారు ప్రతినిధులుగా వుంటారు. అంతటా అతనవి తార్కికమైన కోతలే మరియు కారణజన్ముని దృఢత్వము. భౌతికవిశ్వంలోని చైతన్యపాత్రను అతను గుర్తించును. మనుజుల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ఇంకా బాహ్యంలోకి విషయాల దృగ్విషయము పరిశీలన జగత్తులో ఇక వుండబోదు. శాస్త్రీయ భౌతికశాస్త్రము, క్వాంటమ్ భౌతికశాస్త్రము లేక స్థూల భౌతికశాస్త్రము, సూక్ష్మ భౌతిక శాస్త్రము, ఉన్నత సత్యాలు ప్రకృతిలో భిన్న విధానాలను కలిగి ఉంటాయి. ప్రపంచంలో ప్రకృతి వీక్షణలు రెండు విధాలుగా వుండును. ప్రారంభంలో ప్రథమంగా బాహ్యంలో మార్పులేని విద్వము ఒకటే వున్నది. ఇంకా అస్థిరమైన, పరిశీలించదగిన స్వాతంత్ర్యం ఉండేది. మనం భాగస్వాములగా వుండే వర్ణమాల యొక్క సమస్త సత్యాల అవకాశములు, అందరూ అంతరంగంలో స్వేచ్ఛగా పాల్గొనేవి ఎచ్చట ఉన్నాయి. వైజ్ఞానికము మరియు చైతన్య సంఘమమే క్వాంటమ్ భౌతిక శాస్త్రములో వుంటుంది.

స్వీయ స్పృహ (చైతన్య దృష్టి) అనేది మెచ్చుకోదగిన దానిని గొనివచ్చును. ఇంకా భౌతిక విశ్వంలోని సమస్త జీవావరణ శాస్త్రములోని వాంఛలో మార్పు సంభవించును. నూతన భౌతికశాస్త్ర దృష్టికోణంలో పదార్థము మరియు ఆకాశము ఒకదానినొకటి ఋణపడినాయని, వాటి యొక్క మానవ చైతన్య ఉనికి గ్రహించినది. ఇంకా బహుశా అది చైతన్య తాత్పర్యం ద్వారా మాత్రమే దృగ్విషయము (అసాధారణ)లను ఉనికిలోకి (నూతనంగా) సృష్టించే వన్నియూ ఈ చైతన్యమే. స్థలము, కాలము, చైతన్య ఉనికికి బాధ్యత వహించిదాని అసాధారణమైన విషయము. ఆధునిక వైజ్ఞానము మరియు ఆధ్యాత్మికతను నడుచు అటువంటి సమన్వయమును కుదిర్చినది. ఉనికి యొక్క ఉన్నత అంతర్లీన సత్యమే చైతన్యము. జగత్తును ఎవరైతే తమ కార్యక్షేత్రంగా మలుచుకుంటారో వారి కొరకు విశ్వ దృగ్విషయము ఆ పరంధాముని సాక్షిగా గోచరించును మరియు ఇంద్రియాలు ఉపకరణములుగా పనిచేయును. సర్వలోకాల నుండి భౌతికము, ఆది భౌతికము రెండూ వాటి సత్యాలలో సురక్షితమే. విశ్వం ఉనికి చైతన్యములోనే ఉంటుంది. ఇంకా ఆ చైతన్యము కొరకు దానిని పరిశీలించును. చైతాన్యానికి అవతలి వైపు సత్యమనేది వుండదు.

ఊహాత్మక చైతన్యము వెంటనే అసాధారణమైన రూపమును తీసుకొని ఉనికిలోకి వస్తుంది. దృగ్విషయము ఉనికిలోకి వచ్చి శక్తితో స్పష్టం చేయును లేదా ఆ క్షణం సంతోషమైన బలంతో నింపబడును మరియు ఈ శక్తి పదార్థ రూపమును తీసుకొని స్వీయ అనుభవమును వెల్లడిచేయును. మన మేధస్సు నుండి విలువలేని పదార్థ రూపమును తీసుకొని వాటి శక్తిని ప్రదర్శించును. సమస్త ఉనికిలో శాశ్వత లక్షణంగా (స్వాభావికముగా) ఇంకా ద్వివిధ సంభావ్యతలో నెలకొంది. ఇది విశ్రాంతిగా అలాగే కదలికతో కూడా ఉండవచ్చును. మనసు మరియు పదార్థము పనిచేయు స్థితి

యొక్క విధానము భిన్నంగా ఉంటుంది. అదే శక్తి భిన్న గ్రేడ్ (ర్యాంక్) లుగా ఉంటుంది. ఒక చైతన్య శక్తి భిన్నమైన సూత్రీకరణలతో వుండును. ఒక (ఏకం) అనంత చైతన్యంలో చలస్థితి మరియు అచలస్థితి రెండు సమతుల్యంగా (ప్రశాంతంగా)నే గోచరించును (ఉంటాయి). విశ్వ చైతన్యంలోని ఏక కాలంలో రెండు వెల్లడి కాగలవు. ఒక దానిని ఒకటి పరిశీలించుకుంటూ ఇంకా సహాయ సహకారములు అందించుకొనును.

పదార్థం (బ్రహ్మం) యొక్క రూపమే పదార్థం అంటుంది తైత్తరీయ ఉపనిషద్, జీవితము, మనస్సు ఊడా దాని రూపాలే.

అన్నం పరబ్రహ్మ స్వరూపమే[2].

సచ్చిదానంద శక్తి యొక్క రూపమే పదార్థం.

శ్రీ అరవిందుల పదజాలంలో "సచ్చిదానందం ప్రాతినిధ్యం వహించేది, అతని యొక్క స్వీయ మానసిక అనుభవం, జ్ఞాన లక్ష్యంను సాధారణ పునాది వలె ఉంటుంది. చర్యలు ఇంకా ఆనంద ఉనికి నెలకొని ఉంటుంది"[3].

రెఫరెన్సెస్ :


1. చీకటి బిలాలు ముసుగు వేసిన విశ్వంవలె ఉంటాయి. వాటి ఉపరితలాలను కొలతలకు సాధ్యమయ్యే గణితశాస్త్రం. ఫోటాన్స్ ద్వారా అవి పరివేష్టితమయినవి – నల్లని దేహ సంశ్లేషణలు. అది వల్లించే ఆదర్శ భావన మరియు సమాచారం.

2. తైత్తరీయ ఉపనిషత్తు – **III**. 2-1.

3. **SABCL. Vol.** 18. **P.**239.



ఈ అధ్యాయము ప్రొ॥ మదుసూధన్‌రెడ్డి గారు రచించిన భవిష్యత్తులోని ఫుట్‌నోట్స్ (అదనపు సమాచారం) నుండి సేకరించినది.

ప్రచురణ : ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ స్టడీస్ **(I.H.S.),** హైదరాబాద్, 1993, పేజీలు 253 నుండి 259 వరకు.



**కవితాశ్రీధర్**

**సెల్ నెం. 9395511193**

# సత్యధర్మం

సత్యం అనేది మానసిక నిర్వచనంకు అందనిది, సత్యంలో జీవిస్తేనే పొందగలిగేది. అదొక అంతఃస్ఫూర్తి, అంతర్వివేకం. సత్యానికి తనను తాను సంపూర్ణంగా అర్పించుకున్న వ్యక్తికి, సత్య జీవితాన్ని ఆకాంక్షించే వ్యక్తికి చేయవలసినదేమిటో ప్రతి క్షణము తెలుస్తూవుంటుంది.

పరమాత్మను చేరేందుకు ప్రతి వ్యక్తికి తనదైన మార్గం వుంటుంది. అతికొద్ది మంది మాత్రమే అన్నింటి నుండి ఏకకాలంలో ఆయన్ను చేరగలుగుతారు. ఎక్కువగా ఏదో ఒక మార్గం ద్వారా భక్తి, జ్ఞాన, కర్మ మార్గాల ద్వారా, లేదా సత్యం ద్వారా, చేతన ద్వారా చేరటానికి కృషి చేస్తారు. పరమేశ్వరుడు సంపూర్ణం,బలీయం, అనిర్వచనీయం, అగ్రాహ్యం. ఈ విషయాన్ని తెలుసుకున్న వ్యక్తి, ఈ పద్ధతులలో దేన్ని సేవించడానికైనా తనను తాను నియమించుకుంటాడు. ప్రతిక్షణం సత్యమంటే ఏమిటో, చేతన అంటే ఏమిటో, ప్రేమ అంటే ఏమిటో తెలుసుకుంటాడు, దానిలోనే జీవిస్తాడు. సత్యం స్వయం సిద్ధం. దానికి మనుష్యుల అంగీకారంతో పనిలేదు. మనం దాని గురించి చెప్పేదాని మీద, లేదా దానికి ఎంతవరకు కట్టుబడి ఉన్నామనే దానిమీద అది జీవించదు. దానిని అనుసరించేవారు ఒక్కరు కూడ లేకున్నా సత్యం, సత్యం గానే వుంటుంది.

సత్యానికి ఉపకరణంగా వుండాలంటే ఎప్పుడూ సత్యాన్నే పలకాలి. పరమాత్మను తెలుసుకోవాలనుకునే సాధకులకు వాక్కులో పరిపూర్ణ సత్యం చాలా ముఖ్యం. ఇలా నిరంతరం సత్యం పలకడంవల్ల అది చేతనలోకి సత్యాన్ని తీసుకురావటానికి ఎంతో ఉపయోగపడుతుంది. అదే సమయంలో వాక్కును నిగ్రహించడం కూడ కష్టమే. ఎందుకంటే సాధారణంగా మనుష్యులు ఎలా అనిపిస్తే అలా మాట్లాడటానికి అలవాటు పడి వుంటారు. అధికశాతం మందికి తాము మాట్లాడేదానిని నియంత్రించడం, పర్యవేక్షించడం తెలిసి వుండదు. చాలా మటుకు మాట్లాడటమనే ది యాంత్రికంగా జరుగుతూ వుంటుంది. దానిని ఎల్లవేళలా మన ఉన్నత చైతన్య స్థాయికి తీసుకురావడం అంత సులభం కాదు. కనుక మాట్లాడేటప్పుడు ఆచితూచి మాట్లాడటం అవసరం. దానివలన వాక్కును కొంత సావధానంగా ఆలోచించి నిగ్రహించవచ్చు.

సాధారణంగా మనిషి తన కోరికలు తీర్చుకోవడానికో, లాభాన్ని పొందటానికో తనను తాను గొప్పచేసుకోవటానికో అబద్ధం చెప్పటం లేదా నిజాన్ని వక్రీకరించటం జరుగుతుంది. అబద్ధమాడకూడదని ఎంత జాగ్రత్తగా వున్నా ఒక్కోసారి గుంపులో ఉన్నపుడు మనకు తెలియకుండానే యాధృచ్ఛికంగా మననుండి అబద్ధం వెల్వడుతుంది. దీనికి కారణం అబద్ధాలు చెప్పేవారి సహవాసంలో వుండటం కావచ్చు, లేదా అసత్య వాతావరణంలో వుండటం కావచ్చు. కానీ స్వభావ పరివర్తన విషయంలో సఫలం కావాలంటే కేవలం సత్యాన్ని పలకటమే అలవరచుకోవాలి. మనలోని అసత్యాన్ని గుర్తించాలి. దేన్ని మార్చుకోవాలో దాని స్పృహ కలిగి వుండటం స్వభావాన్ని మార్చుకోవటానికి తొలి అడుగు. క్రమంగా, నెమ్మదిగా సహనంతో ఎంతో జాగరూకతతో, ఏకాగ్రతతో సాధన చేసినపుడు వ్యక్తి చైతన్యవంతమవుతాడు. తనను గురించి తాను తెలుసుకోవడం మొదలుపెడతాడు. ఆ తరువాత తనపై తాను ఆధిపత్యాన్ని సాధిస్తాడు. 'దానిని మార్చలేను, ఏ మాత్రం అవకాశం లేదు' అనుకోకుండా, నిరాశ చెందకుండా విషయాలను గమనించాలి. మార్పు తప్పక వస్తుందనే విశ్వాసంతో వుండాలి. అంతరాత్మ జాగృతమై ముందుకు నడిపిస్తున్నంతవరకూ ప్రపంచంలో ఏదీ అసాధ్యం కాదు.

"మనసు నిశ్శబ్దమైనపుడు ఆ నిశ్శబ్దస్వచ్ఛతలో సత్యం తెలుసుకునే భాగ్యం కలుగుతుంది" అంటారు శ్రీఅరవిందులు.

ఒక్కోసారి మనకు అసత్యమని తెలిసినా పరిస్థితుల ప్రభావంలో దానిని బయటకు సత్యంగా వ్యక్తం చేస్తాం. కొన్నింటిని అది సత్యం కాకపోయినా మనసా వాచా సత్యమని విశ్వసించడం వలన బయటకు సత్యంగా వ్యక్తం చేస్తాం. ఇలా అసత్యమని తెలిసి సత్యంగా పలకటానికి, సత్యమని విశ్వసించి వ్యక్తం చేయటానికి చాలా వ్యత్యాసముంది. మొదటి విషయంలో ఉద్దేశ్యపూర్వకంగా అసత్యాన్ని ఆశ్రయించడం, సత్య స్ఫూర్తికి వ్యతిరేకంగా నడవటం అవుతుంది. రెండవది సత్యాన్ని గౌరవించటమవుతుంది అథమం ఒక పొరపాటు లేదా అజ్ఞానం మాత్రమే. మన చైతన్య స్తరాలను బట్టి దాని ప్రమాణాలు వుంటాయి. మనసుకు సత్యంగా తోచేది, ఉన్నత చైతన్యానికి పాక్షిక సత్యంగా కనిపించవచ్చు. కానీ మనసు ఈ పాక్షిక సత్యం నుండే దానికి ఆవల వున్న విశాలమైన పరిపూర్ణ

సత్యాన్ని చేరుకొంటుంది. మనలో ఈ ఉన్మీలనం జరగాలంటే ఉన్నతమైన దానిని గుర్తించడానికి సంసిద్ధంగా వుండాలి. కోరికలు, వ్యామోహాల అంధత్వంలో విషయాలను వక్రీకరించి దారి తప్పించకుండా వుండాలి. ప్రతి వ్యక్తి తనలోని చైతన్య స్తరాలను ఎంతోకొంత గుర్తెరిగి, వాటిని తనలో వున్న ఉన్నత స్తరాలకు అనుసంధానించడం అతిముఖ్యం. ఒక్కసారి ఉన్నత చైతన్యం పనిచేయడం ప్రారంభమయితే కష్టం శమించి, మరింత మహత్తర సత్యానికి ప్రగతి సాధ్యమవుతుంది.

నిజాయితీగా వున్నపుడు దైవాజ్ఞ మనకు అనుకూలంగా వుంటుంది. ఒకసారి శ్రీమాత గాఢమైన ధ్యానంలో వున్నపుడు అతి మానస శక్తులు భూమిమీద అవతరించడంచూశారు. అవి భూమిమీద అవతరించవలసి వున్నా ఎందుకనో ఇంకా ఆవిష్కృతం కావడం లేదు. మొదటిసారి శ్రీఅరవిందులను పాండిచెరిలో కలిసినపుడు' వాటి అవతరణ జరుగుతుందా' అని వారిని అడిగారు. ఆయన మాములుగా 'అవును' అని సమాధానమిచ్చారు. వెంటనే ఆ శక్తి భూమిని తాకి అవతరణ సిద్ధించటం ప్రారంభం కావటాన్ని శ్రీమాత చూశారు. మనం నిజాయితీగా ముందుకు వచ్చి 'నేను అసత్యం నుండి విడుదల కావాలనుకుంటున్నాను,' అన్నపు డు అదే శక్తి మనలో సత్యాన్ని సాక్షాత్కరింపజేస్తుంది, మనకు 'అవును' అనే సమాధానం వస్తుంది.

తప్పొప్పులను బేరీజు వేయకూడదు. ఎందుకంటే మనసు కేవలం కార్యాచరణకు ఉపకరించే పరికరం మాత్రమే. సత్య జ్ఞానానికి ఉపకరించే పరికరం కాదు. ప్రతి విషయాన్ని విమర్శించటం మానుకుంటే, అంతకు ముందెప్పుడూ ఎరుగని పరమ సత్య జ్ఞానసంపదకు చేరువ కాగలం. ఎక్కువ శాతం వ్యక్తులు దీనిని అనుసరించినపుడు నెమ్మదిగా ప్రపంచదుర్దశ అంతరిస్తూ వస్తుంది. కొన్నిసార్లు నైతిక సిద్ధాంతాలు కూడ మధ్యలో మిళితమై అంచనాను తారుమారు చేస్తాయి. అన్ని ఆకర్షణలను, వికర్షణలను జయించినపుడు మాత్రమే సరైన వివేచనా శక్తి కలుగుతుంది. దేనినైనా యధాతథంగా చూడటం, అనాసక్తంగా చూడటం అలవాటు చేసుకోవాలి. వ్యక్తిగత అంశాలను జోడించకుండా, వ్యక్తిగత ప్రతిస్పందనలకు లోనుకాకుండా అంచనా వేయాలి. వ్యక్తిగత భావాలతో కలుషితం కానివ్వకుండా గ్రహించడం నేర్చుకోవాలి. పర్యవసానం గురించిన ఆరాటం, ఆతురత మన

అవగాహనను వక్రీకరీకరిస్తుంది. ఒక సమగ్రమైన, యదార్థ అభిప్రాయం ఏర్పడాలంటే వాంఛారహితంగా ఏ విధంగా అచరించాలో తెలియాలి. పర్యవసానం గురించిన ఆరాటం లేకుండా ఆ కార్యాన్ని నిర్వహించాలి కాబట్టి నిర్వహిస్తున్నామని అనుకోవాలి.

సత్యం విభేదాలకు, సంఘర్షణలకు అతీతంగా వుంటుంది. మనుష్యులను గానీ, విషయాలను గానీ తర్కంతో అర్థం చేసుకోలేము. చైతన్యం ఒకటిగా వున్నపుడు, మన చైతన్యం వాటి చైతన్యంతో తాదాత్మ్యం చెందినపుడు మాత్రమే యదార్థాన్ని గ్రహించగలుగుతాం. ఇలా ఆ వ్యక్తితో గానీ, వస్తువుతో గానీ మన చైతన్యాన్ని ఏకం చేసినపుడు వాటితో ఒక ఆంతరిక సంబంధం ఏర్పడుతుంది. అప్పుడు దాని గురించిన ఖచ్చితమైన అవగాహన కలుగుతుంది. మనం ప్రసరింపజేసే ప్రకంపనలే వాటికి అనుగుణమైన ప్రకంపనలతో మనల్ని సంపర్కంలోకి తీసుకువస్తాయి. మనం హాని కలిగించే, నాశనం చేసేటువంటిప్రకంపనలను ప్రసరింప చేస్తే, తప్పకుండా సహజంగానే వాటిని ఆకర్షించడం అవుతుంది. ప్రపంచంలో దివ్యచైతన్యం పని చేస్తున్నది. వ్యక్తి ఎప్పుడైతే దివ్య చైతన్యానికి వ్యతిరేకంగా వెళ్తా డో, ఆ విధంగా చేసిన ప్రతిసారీ అతడు తన చైతన్యం నుండి ఏదో ఒకటి నష్టపోతాడు. దానికి వ్యతిరేకంగా చేసిన ప్రతిసారీ క్రిందకు పోతాడు, అనుగుణంగా పనిచేసిన ప్రతి సారి వృద్ధి చెందుతాడు.

సత్యం యొక్క క్రియాచరణను అసత్యం అడ్డుకోవడం వలన ఈ ప్రపంచం అంతటా అసమగ్రత, అస్తవ్యస్తత వ్యాపించాయి. ఇలాంటి అల్లకల్లోల పరిస్థితుల్లో చాలామంది వ్యక్తులు సంఘర్షణాత్మక శక్తులచేత తోలుబొమ్మల్లా నడపబడతారు. ప్రపంచంలో దైవకార్యం ఎప్పటికీ మితిమీరిన దుష్టత్వానికి పరిమితిగా పనిచేస్తుంది. అదే సమయంలో మంచికి అపరిమితమైన శక్తిని ఇస్తుంది. ఈ అపరిమితమైన శక్తే, సృష్టిలో చెడు వ్యాపించకుండా పరిమితి చేయడానికి ఉపయోగపడుతుంది. పరిమిత మానవ దృష్టికి చెడుకు పరిమితే లేదని, అది మితిమీరుతుంటుందని అప్పుడప్పుడు అనిపిస్తుంది. కానీ ఈ మితిమీరిపోవటమనేదే పరిమితి. అంతరించిపోయే ముందు అసత్యం విపరీతంగా విజృంభిస్తుంది. ఎప్పుడో ఒకసారి అది ఆగిపోతుంది. దైవం జోక్యం చేసుకుని మహా ప్రకృతి విధ్వంసాలను, రాక్షస ప్రవృత్తులను ఇంకా ముందుకు పోకుండా చేస్తాడు.

మనలో దివ్యత్వం ఆవిష్కారమవ్వటానికి గానీ, దివ్యత్వాన్ని మెరుగు పరచటానికి గానీ అడ్డుగా వచ్చేవన్నీ అసత్యాలే. వీటిని గుర్తిస్తూ మనలోని అసత్యాన్ని శ్రీమాతకు సమర్పించుకున్నపుడు ఆమె దాన్ని ఆనందమయ సత్యంగా పరివర్తన చెందిస్తుంది. ఒక్క సత్యమే మనల్ని రక్షించగలదు. వాక్కులో సత్యం, కర్మలో సత్యం, సంకల్పంలో సత్యం, సంవేదనలో సత్యం. సత్యాన్ని ఆచరించడమా, లేక నాశనం చెందడమా అన్నది మన ఎంపిక.

శ్రీమతి సునీతా శేఖర్

భవిష్యత్తు యొక్క పూర్వగామి – శ్రీ అరవిందులు

శ్రీ అరబిందో భూమి పైకి, పూర్వ మతాలు లేదా బోధలతో పోటీగా ఒక బోధన లేదా మతాన్ని తీసుకురావడానికి కాక, గతాన్ని అధిగమించడానికి మరియు ఆసన్నమైన అనివార్య భవిష్యత్తు వైపు మార్గాన్ని స్పష్టంగా తెరవడానికి, చూపించడానికి వచ్చారు.

# జాతీయవాదం అంటే

# భారతీయ స్ఫూర్తి పునరుద్ధరణ

మన దృష్టిలో భారతీయ ఆలోచన, బారతీయ స్వభావం, బారతీయ బావనలు, భారతీయ శక్తి, భారతీయ గొప్పదనం మరియు భారతీయ స్ఫూర్తితో ప్రపంచాన్ని కలవర పరిచే సమస్యలను పరిష్కరించడం , భారతీయ దృక్పథాన్ని ఏర్పరచడం, ఇది జాతీయ వాదం యొక్క లక్ష్యం.

యువ జాతీయ వాదం ఎల్లప్పుడూ నొక్కి చెప్పే వాస్తవం ఏమిటంటే స్థూలమైన వాణిజ్య, భౌతిక వాదము, సరిపడని యూరోపియన్ విద్య ద్వారా మన మనస్సు, స్వభావం మరియు అభిరుచులను దిగజారుస్తుంది అని. అన్నిటికంటే చాలా ముఖ్యమైన విషయం, మంచి నైపుణ్యం చక్కదనంతో కూడిన ఉత్పత్తుల ప్రాధాన్యత, ప్రత్యేకతతో ఒకప్పుడు యూరోపియన్ మార్కెట్లపై మనం పట్టు సాధించడం, కానీ ఇంకొక విషయం మన కళాత్మక అవగాహన లను ఆచరణాత్మకంగా నాశనం చేయడం. ప్రస్తుత పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు గతం లో ఉన్న ఆధ్యాత్మిక మరియు మేధస్సు అమలును పరిత్యజించాయి . దేశాన్ని స్వతంత్రంగా మరియు గొప్పగా మార్చగల వాస్తవికత అధిక ఆకాంక్ష, శక్తిని యాచించాయి. మనం కోల్పోయిన వాటిని తిరిగి పొందడం మొదటి విషయం, ఈ నష్టాలన్నింటిలో వాస్తవికత, ఆకాంక్ష మరియు శక్తిని కోల్పోవడం చాలా ముఖ్యమైనది, కాబట్టి వాటి పునరుద్ధరణ మన మొదటి మరియు అత్యంత బలమైన లక్ష్యం. జాతీయవాదుల, ప్రవక్తల యొక్క ప్రాథమిక లక్ష్యం ఏమిటంటే, దేశ భవిష్యత్తు ప్రస్తుత పరిస్థితుల ద్వారా పరిమితం చేయబడిందనే ఆలోచన , తాత్కాలిక కారణాలు మనలను బలహీనపరిచాయి అని, వారు ప్రజల మనసుకు అద్భుతమైన విధిని చూపారు. తులనాత్మకంగా సమీప భవిష్యత్తులో అలౌకిక దృష్టిని గ్రహించాలనే కోరికతో యువకుల హృదయాలను రగిల్చారు, ఒక కలగా అనిపించిన దానిని సమర్థింపుగా శక్తి మరియు ప్రేరణ యొక్క తరగని మూలంగా, వారు మన పూర్వీకుల గొప్ప విజయాలను నాగరికతను నిరంతరం చూపారు. మరియు వారు కోల్పోయిన ఆధ్యాత్మిక మరియు మేధో వారసత్వాన్ని తిరిగి పొందాలని రాబోయే తరానికి పిలుపునిచ్చారు. గతం మరియు భవిష్యత్తును గ్రహించడానికి ఈ రెట్టింపు ప్రయత్నం విశిష్టమైన స్వభావం ఉద్యమంలో ప్రధాన ఉద్ధరణ శక్తి అని కొట్టి పారేయలేము. ఇది మన యువకులకు వాస్తవికతను, ఆకాంక్ష మరియు శక్తిని తిరిగి తీసుకువస్తుందని తిరస్కరించలేము.

ప్రజల మనస్సు, స్వభావం మరియు అభిరుచులను పెంపొందించడానికి, పురాతనమైన నిగ్రహాన్ని, బలమైన ఆర్యుల పాత్ర, ఆర్యుల ఉన్నత దృక్పథాన్ని తిరిగి పొందడం, భూ సంబంధమైన జీవితాన్ని అందంగా మరియు అద్భుతంగా మార్చిన భావనలు, ఆధ్యాత్మిక అనుభవాల సాక్షాత్కారాలు, ఆకాంక్షలు భూమి పై ఉన్న ప్రజలందరి జీవితంలో అత్యంత లోతైన హృదయం, లోతైన ఆలోచన- మరియు అత్యంత సున్నితత్వం కలిగివుండడం అత్యవసరమైనది మరియు ముఖ్యమైనది.

వైదిక ప్రజాస్వామ్య స్ఫూర్తిని విడుదల చేయడానికి, కులీన మరియు దైవ పరిపాలనా సంస్కృతికి అవసరమైన అన్నింటినీ గ్రహించడం ద్వారా మన అర్ధ-కులీన అర్ధ-దివ్య పరిపాలన భూ స్వామ్యాన్ని విచ్ఛిన్నం చేయాల్సి వచ్చింది., ఐరోపా యొక్క ప్రజాస్వామ్య సూత్రం మరియు పద్ధతులను మనం నేర్చుకోవాలి మరియు ఉపయోగించాలి, తద్వారా మన గతానికి మరియు మానవాళి యొక్క భవిష్యత్తుకు మరింత సరిపోయేదాన్ని నిర్మించవచ్చు. మన వ్యక్తి వాదం మరియు భౌతిక వాదాన్ని తీసివేసి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టుకోవాలి. మానవ జాతికి స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం పట్ల ప్రేరణలను సమన్వయం చేయడం మరియు ఆధ్యాత్మికం చేయడం అనే సమస్యను మనం పరిష్కరించాలి.

రాజకీయాల్లో లాగానే వాణిజ్యంలో కూడా మనం యూరోపియన్ పద్ధతులు నేర్చుకుని, వాటిపై పట్టు సాధించాలి. ఒక దేశం కళాత్మకంగా ఉండాలంటే విలాసవంతంగా సంపన్నంగా ఉండాల్సిన అవసరం లేదు. అయితే అది విస్తృతమైన అభివృద్ధి లో జాతీయ కళగా కొనసాగించాలంటే, దానికి కొంత శ్రేయస్సు, జాతీయ సంస్కృతి మరియు అన్నిటికీ మించి ఆశ మరియు ఉత్సాహం ఉండాలి. ఆధునిక సామాజిక నిర్మాణం యొక్క పరిస్థితులలో సౌందర్య కళలు మరియు చేతి పనులు చౌక మరియు అసభ్యమైన తయారీదారుల దాడికి వ్యతిరేకంగా జీవించలేవు. సమాజం నుండి పేదరికం మరియు జీవన పోరాటాన్ని తొలగిస్తేనే పరిశ్రమ మళ్ళీ అందంగా మారుతుంది.

మతపరమైన మరియు నైతిక పునరుత్పత్తి యొక్క ఆవశ్యకతను గ్రహించిన వారు చాలామంది ఉన్నారు. వారు రాజకీయాలు మరియు వాణిజ్యం యొక్క గజిబిజి వివరాలను విడిచిపెట్టడానికి మొగ్గు చూపుతున్నారు. మరియు దేశంలోని ఏ మార్గదర్శి మరియు గురువు వారితో  కలిసిపోవాలని విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఒక ఘోరమైన భ్రమ. భారతదేశానికి నాయకత్వం వహించే వ్యక్తులు

తప్పనిసరిగా బహుముఖంగా ఉండాలి. అవతార పురుషుడు, ఒక కవి, పండితుడు మరియు కళాకారుడి ఆత్మలో ఆయన మత మార్గదర్శి మాత్రమే కాదు, రాజకీయ నాయకుడు, గొప్ప విద్యావేత్త, సమాజ పునరుత్పాదకుడు, సహకార పరిశ్రమకు సారథి అవుతారని మేము విశ్వసిస్తాము. సంక్షిప్తంగా అతను ప్రపంచాన్ని పునర్నిర్మించడానికి , నడిపించడానికి భవిష్యత్ భారత దేశం లో ఉద్భవించే మహా మనీషి.

. శ్రీ అరవిందులు

అనువాదం: శ్రీమతి అడవికొలను పద్మశ్రీ

The Meaning of Nationalism

A Call to the Youth of India

## అంచరవు మూడు అంచలు

సత్యం ఒకటే. పండితులు పలు విధాల సత్యాన్ని గురించి చెబుతారు. పర బ్రహ్మ సత్యం: జగత్తు మిథ్య అని అద్వైతాచార్యులు ఆదిశంకరులు చెప్పారు. తొలి చదువులు (వేదాలు) నేతి నేతి (ఇదికాదు అదికాదు) అనడమే కాని ఆ బ్రహ్మం ఇద అని ఇదమిద్ధం గా చెప్పటం లేదు. అరణ్యాలలో, ఆశ్రమాలలో తపసు చేసుకునే ఆర్ష రుషులు, ధ్యాన యోగులై సత్య దర్శనం సాధించారు. ఈ సత్యం ఏమిటో వారు తమ అనుభవాన్ని బట్టి, తమకు తోచిన విధంగా లోకానికి చాటారు. గురుకుల వాసులైన శిష్యులకు ఆ గుప్త జ్ఞానాన్ని అందజేశారు. వేదాలు స్పష్టంగా చెప్పని పర బ్రహ్మను ఉపనిషత్తులు తమ బాణిలో ఆవిష్కరించాయి.

ఈశోపనిషత్తు జగత్తు సర్వం ఈశ్వర మయం అని చాటింది. జగత్తు ఎలా ఏర్పడిందో అందులో ఈశ్వరుడు ఎలా వచ్చాడో తెలీదు. 'ఇదం' అనే పదం ఇదివరకే ఉన్నదన్న అర్థం తో సమస్య మరింత జటిలమై కూచున్నది. ఇల్లు కట్టుకుని ఆ తరువాత ఇంటి యజమాని గృహప్రవేశం, మరి యజమాని కదా ఇల్లు కట్టించాడు. యజమానే లేకపోతే ఇల్లు ఎలా తయారవుతుంది? ఇలాంటి

చిక్కు ప్రశ్నలు అడ్డు తగులుతూనే ఉంటాయి. శివుడి ఆజ్ఞ లేని దే చీమైన కదలదు అన్న సామెత ప్రకారం, ఈ జగత్తు ఆ ఈశ్వరుడి అనుమతి లేని దే కొంచమై నా కదలదు అంటున్నది ఉపనిషత్తు మొదటి శ్లోకం.

ఏ ధర్మాత్ముడో ఓ సత్రం కట్టించాడు. బాట సారులు గూటి చిలకలలా చేరి అందులో తల దాచుకుంటారు.  సేద తీరాక తెల్లవార గానే ఎవరి దారి వారిది. ఈ జగత్తూ అలాంటిదే. ఆ ధర్మ కర్మ "సన్మూలం" ! ఆ సత్రం "సదా యతనం"! అది "బ్రహ్మ గేయం" అని సుబాల ఉపనిషత్తు , ధర్మం గుప్త దానం కాబట్టి ధర్మ కర్త ఎలా ఉంటా డో చెప్పకుండా "సత్" అని సంజ్ఞా వాచకాన్ని వాడుతున్నది. బ్రహ్మ ముందా, జగత్తు ముందా, అన్న విషయం ఇంతవరకు తేలలేదు. ఛాందోగ్య, బృహదారణ్యక ఉపనిషత్తులు ఒక అడుగు ముందుకు వేసి, దేవాత్మ శక్తి ఈ జగత్తును చక్రంలా తిప్పుతున్నదని, తైత్తిరీయ ఉపనిషత్తు మరో అడుగు ముందుకు వేసి, జగత్తు ఆత్మనా బ్రహ్మమే (ఈశ్వరుడు) అయి నందువల్ల సమానమే అని సూచన ప్రాయంగా చెప్పింది.

స్వరూపం, స్థితి, ప్రవృత్తి, సమాన ధర్మాలు రెండింటి నీ అన్వయించి బ్రహ్మ, జగత్తు ఒకటేనన్న అభిప్రాయం మరికొన్ని ఉపనిషత్తులు వెలిబుచ్చాయి. పర బ్రహ్మ త్రి మూర్తులై సృష్టి, స్థితి, లయలను, అవతార మూర్తి గా పది సార్లు (దశావతారాలు) ధర్మ సం స్థాపనకోసం దిగి వచ్చాడు. జగత్తు బ్రహ్మల అవ్యాకృతి, అవ్యాకృతి (విస్తరణ, ముకుళనం) చెందుచున్నది. బ్రహ్మ నుంచి బయలుదేరి బ్రహ్మలోనే మొగ్గలా ముడుచుకు పోతున్నది. బ్రహ్మ ప్రకాశమే జగత్తు కాబట్టి అది మాయ, మిథ్య అని కొట్టి వేయడానికి వీలు లేకుండా ప్రతిపాదించింది.

ఈశోపనిషత్తు చెప్పినట్టుగా బ్రహ్మ లోపల, బయట, అంతటా వ్యాపించి, తనతో పాటు జగత్తునూ ఉంచుకోవటం వలన, అది ఒక భౌతిక చిత్రం కాదు.

హద్దులకు, సరిహద్దులకు కట్టుబడ్డ ఆకృతి కాదు. ప్రకృతి ఒక ప్రవాహం లాంటిది. “ప్రవాహ సత్యత్వం” లోనే ఇరవై రెండు తత్వాలున్నాయి. పంచ భూతాలు, అష్ట దిక్కులు, చంద్ర తారకలు, పంచేంద్రియాలు, మనసు, జీవాత్మ వెరసి జగత్తుగా వెలిసింది. జీవ భూతాలు సనాతనం అని, తన అంశలేనని కృష్ణపరమాత్మ విశదం చేశారు గీతోపనిషత్తు ద్వారా. ఉపనిషత్తుల సారమైన గీత ఆధారంగా సారాంశం ఏమిటో శ్రీ అరవిందులు క్లుప్తంగా, గుప్త జ్ఞానం ఒక్క వాక్యం లో సంధించారు. “ఈశ్వరుడు, విశ్వం, వ్యక్తి, ఒకే సత్యపు మూడు అంచలు” (పార్శ్వాలు). “అంచరువు” అంటే పర బ్రహ్మ.

రచన : శ్రీ ఉప్పు రాఘవేంద్ర రావు



**"మీకు దైవం కోసం యోగా కావాలా?**

అప్పుడు మాత్రమే మీకు మార్గం కోసం పిలుపు ఉందని చెప్పవచ్చు . దాని కోసం అవసరమైన మొదటి విషయం - పరమాత్మ కోసం ఆకాంక్ష.

ప్రశ్నలు మరియు సమాధానాలు
1929 (7 ఏప్రిల్)

ఆకాంక్ష యొక్క మొదటి అంశం  ఇది: ఒక రకమైన అస్పష్టమైన అనుభూతి కలుగుతుంది- విశ్వం వెనుక తెలుసుకోవలసినది ఏదో ఉంది అని,  ఇది బహుశా జీవించడానికి విలువైన ఏకైక విషయం అని, ఇది మిమ్మల్ని సత్యంతో అనుబంధం కలుపుతోంది అని, మరియు దానిపై విశ్వం ఆధారపడి ఉంటుంది అని – అప్పటికి మీ గ్రహణ శక్తిని తప్పించుకునే విషయం ఇది అని, అన్ని విషయాల వెనుక ఆ శక్తి ఉన్నట్లు మీకు అనిపిస్తుంది.

ఈ విషయం గురించి చాలామంది అనుభూతి చెందారు కానీ ఇది మొదటి ఆకాంక్షకు నాంది అని చాలామందికి తెలియదు. ఈ శాశ్వతమైన అజ్ఞానంలో జీవించకూడదు. ఎక్కడ విషయాలు చాలా వికృతంగా మరియు కృత్రిమంగా ఉంటాయో అక్కడ దైవం పట్ల ఈ ఆకాంక్ష ఆహ్లాదకరంగా ఉంటుంది; జీవించడానికి విలువైన దాన్ని గ్రహిస్తారు.

మీరు చేయవలసిన తదుపరి విషయం ఏమిటంటే, ఎల్లప్పుడూ శ్రద్ధగా మరియు స్పృహతో జీవించేట్టుగా చూసుకోవడం. దానికి కావలసింది ఏకాగ్రత – దైవంపై ఏకాగ్రత – సమగ్ర దృష్టితో సంపూర్ణ సమర్పణ.

హృదయంలో ఏకాగ్రత నిలపండి. దాని లోకి ప్రవేశించండి; మీకు వీలైనంత వరకు లోపలికి మరియు లోతుగా ఇంకా లోతుగా వెళ్ళండి. విస్తరించిన మీ స్పృహ యొక్క అన్ని తీగలను సేకరించండి, వాటిని పైకి చుట్టి, గుచ్చి మరియు గుండె లోతుల్లోకి దిగండి.

గుండెయొక్క లోతైన నిశ్శబ్దంలో అక్కడ అగ్ని మండుతోంది. ఇది మీలోని దైవత్వం-మీ నిజమైన జీవి. దాని స్వరాన్ని వినండి, దాని ఆదేశాలను అనుసరించండి.

ఇంకొక సంకేతం ఉంది: మీరు ఏకాగ్రతతో మరియు ఆకాంక్షను కలిగిఉన్నప్పు డు, మీలోకి ఏదో వస్తున్నట్లు మీరు భావిస్తారు, మీ ప్రశ్నలకు సమాధానం అందుకుంటారు; మీరు కాంతి, శాంతి, శక్తి దిగి వస్తున్నట్లు అనిపిస్తుంది. మరియు దాదాపు వెంటనే-మీరు చాలా కాలం వేచి ఉండాల్సి న అవసరం లేదు

-అంతర్గత ఆకాంక్ష, పిలుపు తప్ప మరేమీ లేదు అని సమాధానం వస్తుంది. సంబంధం బాగా స్థిరపడిందని కూడా దీని అర్థం.

స్థిరమైన అగ్నిలాగా జీవిలో మండే ఆకాంక్ష అవసరం, మరియు మీకు కోరిక, ప్రాధాన్యత, ఆకర్షణ ఉన్న ప్రతీ సారీ దానిని ఈ అగ్నిలో వేయాలి. మీరు దీన్ని పట్టుదలతో చేస్తే, మీ సాధారణ స్పృహలో నిజమైన స్పృహ యొక్క చిన్న మెరుపు ప్రారంభమవుతుంది.

మొదట అది మందంగా ఉంటుంది, ప్రాధాన్యతలు, ఆకర్షణలు, ఇష్టాలు అన్ని కోరికల కంటే చాలా వెనుకబడి ఉంది. కానీ మీరు వీటన్నింటి వెనుకకు వెళ్లి, ఆ నిజమైన స్పృహను, అంతా శాంతమైన ప్రశాంతం, దాదాపు నిశ్శబ్దంగా ఉందని కనుగొనండి.

చాలా కాలంగా ఏమీ జరగడం లేదనే అభిప్రాయం మీలో కలుగుతుంది, మీ స్పృహ మామూలుగానే ఉందని, మరియు, మీకు తీవ్ర మైన ఆకాంక్ష ఉంటే, ఇప్పటికీ మీరు లొంగని గోడకు కొట్టుకున్నట్టు మీలో ప్రతిఘటనను కూడా అనుభవిస్తారు - కానీ మీరు లోపల సిద్ధంగా ఉన్నప్పుడు, చివరి ప్రయత్నం - ప్రతి దీ తెరుచుకుంటుంది మరియు మీరు మరొక స్పృహలోకి అడుగు పెడతారు.

కానీ ప్రతి క్షణం ఒక ఆకాంక్ష ఉండాలి. మీలో ఆకాంక్ష ఉంటే, సంకల్పం మీలో ఉంటే, మీరు త్వరగా లేదా తరువాత విజయం సాధిస్తారని ఖచ్చితంగా చెప్పవచ్చు .

మీరు ఆకాంక్ష స్థితిలో ఉంటే మరియు మీరు సమాధానం అందుకున్నప్పుడు, మీ సమస్త జీవి సుసంపన్నంగా, విస్తారంగా, అద్భుతంగా అనిపిస్తుంది. మరియు మీరు ఖచ్చితంగా సంతోషంగా ఉంటారు.

మీరు అంతర్గత జ్వాల గురించి స్పృహ కలిగి ఉంటే, ఆకాంక్ష ద్వారా మీరు మీలో బలంగా ఉన్నవన్నీ ఈ మంటలో వేయాలి, ఒక పిలుపు, మరియు మీకు వీలైనంత నిశ్శబ్దంగా ఉండండి, సమాధానం వస్తుంది అనే లోతైన నమ్మకంతో; మరియు మీరు ఈ స్థితిలో ఉన్నప్పుడు, మీ ఆకాంక్ష మరియు కేంద్రీకృత శక్తితో,

మీ అంతర్గత మంటతో, హింస లేకుండా, పట్టుదలతో, ఉద్రేకం, చిరాకు లేదా ఉత్సాహం లేకుండా, మీరు ఖచ్చితంగా నిశ్శబ్దంగా పిలవాలి.

ఇది మొదటిసారి విజయం సాధించదు. మీరు అవసరమై నన్ని సార్లు మళ్లీ ప్రారంభించాలి, కానీ అకస్మాత్తుగా, ఒక రోజు... మీరు మరొక వైపు ఉన్నా రు! అప్పు డు మీరు కాంతి సముద్రంలో ఉద్భవిస్తారు.

మీరు పోరాడితే, మీరు అశాంతిగా ఉంటే, మీకు ఏమీ లభించదు; మరియు మీరు చిరాకుగా మారితే మీకు తలనొప్పి మాత్రమే వస్తుంద, అంతే. మీ ఆకాంక్ష యొక్క శక్తి మొత్తాన్ని ఒకచోట చేర్చడానికి, దానిని తీవ్రంగా కేంద్రీకరించండి, ఒక సంపూర్ణ ప్రశాంతతలో, మీ అంతర్గత జ్వాల గురించి స్పృహలో ఉండి, మీరు చేయగలిగిన దంతా అందులోకి విసిరేయండి, తద్వారా అది మరింత ఎక్కు వ మరియు ఎక్కు వ మండుతుంది, ఆపై మీ స్పృహతో పిలవండి మరియు నెమ్మదిగా ప్రయత్నించండి. మీరు ఏదో ఒక రోజు తప్పకుండా విజయం సాధిస్తారు.

మీ ఆకాంక్ష కోరికను దాచుకున్నంత కాలం మరియు మీ హృదయంలో ఉన్నంత కాలం దైవంతో బేరమాడే స్ఫూర్తి ఉన్నంత సేపు విషయాలు వచ్చి మీకు దెబ్బలు ఇస్తాయి మీలో ఉన్న నిజమైన స్పృహ మేల్కొనే వరకు ఇది ఎటువంటి షరతులు, బేరసారాలు చేయదు. అంతే.

హృదయపూర్వక ఆకాంక్ష - మీరు ప్రతి నిమిషంలో మీ సంకల్పం యొక్క బహుమతిని ఒక ఆకాంక్షలో చేయవచ్చు - మరియు చాలా సరళంగా తనను తాను రూపొందించుకునే ఆకాంక్ష, "భగవంతుడా, నీ చిత్తం నెరవేరుతుంది" అని మాత్రమే కాదు, "నేను చేయగలిగినంత ఉత్తమమైన పనిని నేను చేయగలనని అనుగ్రహించు." పైకి లేచే ఆకాంక్షకు బదులుగా, శక్తి మీలోకి ప్రవేశించేలా తెరుచుకునే గ్రహణ శక్తి అవసరం.

అక్కడ ధ్యానం లో ప్రతి ఒక్కరు తనలో ఆకాంక్ష యొక్క జ్వాలని వెలిగించుకోవాలని మరియు వీలైనంత ఎత్తుకు ఎదగాలని నేను కోరుకున్నా ను.
శ్రీమాత

అనువాదం : శ్రీమతి నీల

# ఒక నిజమైన స్నేహితుడు - A TRUE Friend

ప్రవర్తనా పరమైన లోపాలను ప్రోత్సహించేవారు, మనలోని అహాన్ని పెంచి పోషించేవారు , తమ మూర్ఖపు పనులలో నిన్ను భాగస్వామిని చేసి, చెడు మార్గాలలో నడిపించేవారు, ఇంకా నువ్వు చేసే చెడు పనులకు మద్దతు పలికే వారు స్నేహితులు కారు.

కానీ మనుషులు తమ అహాన్ని సంతృప్తి పరిచి, ముఖ స్తుతులు చేసేవారిని స్నేహితులు చేసుకోవడానికి ఇష్టపడతారు. మన వెర్రి వెర్రి ఆలోచనలను, అసంబద్ధ పనులను ఎవరు ప్రోత్సహిస్తా రో, సహకరిస్తా రో వారిని స్నేహితులుగా ఎంచుకోవడానికి ఇష్టపడతారు. అలాంటి వారే మంచి స్నేహితులు అని నమ్మకం పెంచుకుంటారు. ఎందుకంటే మీరు వారి లాగా, వారు మీలాగా ఆలోచిస్తూ ఒకరికొకరు అత్యంత అనుకూలమైన స్నేహంతో ముందుకు సాగుతూ ఉంటారు. ఉదాహరణకి, దొంగతనం చేయడం, ఉపాధ్యాయులను ఎగతాళి చేయడం, పాఠశాలకు వెళ్లకుండా ఇతరులతో కలిసి తిరగడం. ఇలాంటి స్నేహితులతో ఉన్నప్పుడు ఈ పనులు తప్పుగా అనిపించవు, ఎందుకంటే వారు మన తప్పుల్ని వేలెత్తి చూపించరు. కాబట్టి ఒకవేళ ఎవరైనా వచ్చి, ఇలా "చేయడం మంచిది కాదు" అని మనకి మంచి చెడులు చెప్పడానికి ప్రయత్నిస్తే, వెంటనే మనం వాళ్లతో " నువ్వు నా స్నేహితుడి వి కాదు, నీకు సంబంధం లేని విషయంలో జోక్యం చేసుకోకు మమ్మల్ని ఇబ్బంది పెట్టకు" అని నిష్కర్షగా చెప్పేస్తారు. అలాంటివారు మనకి నచ్చరు కూడా.

తరగతిలో ప్రథమ స్థానంలో వచ్చి అత్యంత ప్రతిభావంతులైన వారు కూడా చెడు స్నేహం చేయడం వలన చెడు అలవాట్ల బారిన పడతారు. ఇలాంటి స్నేహం ఒక అంటువ్యాధి లాంటిది. వీరు మీ స్నేహితులు కాదు, శత్రువులు.

ఒక వ్యాధి రాకుండా మనం ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటా మో అలాంటి జాగ్రత్తలే ఇలాంటి వారి పట్ల మనం తీసుకోవాల్సి వస్తుంది. వ్యాధి వలన వచ్చే పరిణామాలు మనం తట్టుకోగలం కానీ, ఇలాంటి చెడు స్నేహం అనే వ్యాధి నుంచి వచ్చే ప్రమాదకరమైన పరిస్థితులను ఎదుర్కోవడం చాలా కష్టం. దీన్ని చాలా జాగ్రత్తగా నివారించాలి. ఎవరైతే నువ్వు చేసే చెడు పనులని ప్రోత్సహించ రో, ఆహ్లాదకరమైన ఆలోచనలను నీలో పెంపొందింప చేయడానికి ప్రయత్నిస్తా రో వారే నిజమైన స్నేహితులు.

నీకంటే తెలివైన వారితో నువ్వు స్నేహం చేయాలి. తమని తాము తెలుసుకొని, సంస్కరించుకునే విజ్ఞతను పెంపొందించే స్నేహం ప్రతి మనిషికి అవసరం. అలాంటి వారితో స్నేహం దైవంతో చేసిన స్నేహంతో సమానం.

దైవం దగ్గర మనం ఏమీ దాచము, అలాగే ఎవరి దగ్గర మన విషయాలన్నీ నిస్సంకోచంగా పంచుకోగలుగుతామో అదే నిజమైన స్నేహం. అలాంటి స్నేహితుడు మనల్ని అర్థం చేసుకొని విజయ పదం వైపు నడిచే మార్గంలో వచ్చే ఆటంకాలను అధిగమించడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తాడు. అలాగే ఎటువంటి పరిస్థితుల్లోనైనా నిజాయితీగా మనకి మార్గ నిర్దేశం చేసి, ముందుకు నడిపించడానికి ప్రయత్నిస్తాడు.

అనువాదం: శ్రీమతి వాణి

A True Friend

From “LIGHT FOR STUDENTS”

Writings of Sri Aurobindo and the Mother



Founder’s Day Celebration – 25-07-2023

# ఆకాంక్ష

చెట్లు కాంతిని కావాలనుకుంటాయి .

ఏమిటా కాంతి ?

కాంతి అంటే సూర్యుడు .మనం ఎప్పుడైనా ఆకులు రాత్రి వేళ ముడుచుకోవడం చూశామా? సూర్యుడు అస్తమించగానే రాత్రి అవుతుంది.

మరి చెట్లకు ఏమైనా కోరిక ఉంటుందా?

ఏదైనా అంటే? మానవుడిగా పుట్టాలనా?

కానీ, చెట్లకి మనుషుల గురించి ఏమీ తెలియదు కదా! మనిషి ఆకాంక్షిస్తాడు. తాను భగవంతుడిగా మారాలని, మనిషిగా పుట్టాలని ఆకాంక్షించిన జంతువుల గురించి నాకు తెలుసు. ఉదాహరణకి పిల్లులు ,కుక్కలు, మనుషులతో కలిసి జీవిస్తూ మనిషిగా మారాలని ఆకాంక్షను కలిగి ఉంటాయి. అవి మనుషులకి ఎంతో దగ్గరగా జీవనం చేస్తాయి కదా! నా దగ్గర ఒక పిల్లి ఉండేది .దానికి పిల్లిగా ఉండాలంటే చాలా బాధగా ఉండేది .


దాన్ని నేను గమనించినప్పుడు అది ఎప్పుడు ధ్యానంలో ఉండేది. అదే దాని సాధన. అది దాని శరీరం విడిచినప్పుడు దాని ప్రాణాధారమైన శక్తి లోని కొంత భాగం మానవునిగా పునర్జన్మను పొందింది. దాని యొక్క మానసిక మూలం మానవుని లోనికి నేరుగా ప్రవేశించింది. దానిలోని ఏ ప్రాణాధార శక్తి మానవునిలోకి ఎలా ప్రవేశించిందో మనం చెప్పగలమా?

అవి నూటికోటికో జరిగే సంఘటనలు.

సర్వం శ్రీమాత చరణారవిందములకు అర్పణం.

అనువాదం : శ్రీమతి క్షితిజ

Stories told by The Mother 19th August 1953.



శ్రీ/శ్రీమతి

కీ.శే. ప్రొ॥ మధుసూదన్ రెడ్డి గారు శ్రీ మాతారవిందుల తత్త్వము మరియు యోగా గురించి ప్రవచనాలు చేశారు. అంతేకాకుండా సుమారు 30 పుస్తకాలు రచించారు. అయితే అవన్నీ ఆంగ్ల మాధ్యమంలో వున్నవి.

వారిని తెలుగువారికి పరిచయం చేయడానికి మరియు వారి రచనల ద్వారా శ్రీ మాతారవిందుల తత్త్వము మరియు యోగా గురించి అవగాహన కల్పించడానికి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ స్టడీ (Institute of Human Study) తరపున ఆరోదర్శన్ ట్రస్టు, 'నూతన దీపాలు' అనే పేరుతో సంవత్సరానికి రెండు మార్లు (జూలై మరియు డిసెంబరు) పత్రికను ప్రచురిస్తుంది.

ఈ పత్రికలో ఇప్పటివరకు ప్రొ॥ రెడ్డి గారి రచనల అనువాదం మాత్రమే ప్రచురించాము. ఇప్పుడు ఇతర తెలుగు రచయితల శ్రీ మాతారవిందుల గురించి ఆముద్రితాలుగా ఉన్న వ్యాసాలను కూడా ప్రచురించాలని నిర్ణయించనైనది. ఇందు మూలముగా శ్రీ మాతారవిందుల గురించి మీరు వ్రాసిన ఆముద్రితాలుగా ఉన్న వ్యాసాలను ఈ దిగువ ఇవ్వబడిన ఈ-మెయిల్ ద్వారా అందజేసినచో వాటిని 'నూతనదీపాలు' పత్రికలో ప్రచురించగలము.

కృతజ్ఞతలతో

శ్రీ మాతారవిందుల సేవలో

కార్యదర్శి

ఐ.హెచ్.యస్. హైదరాబాదు.


Mail Id: ihs_hyd@yahoo.com

## *Books written by* Prof. V. Madhusudan Reddy

1. SRI AUROBINDO'S PHILOSOPHY OF EVOLUTION
2. MANKIND ON THE MARCH (The Movement)
3. SAPPHIRES OF SOLITUDE (Poems).
4. CELEBRATION FUTURE: THE NEXT MILLENNIUM
5. SAVITRI: EPIC OF THE ETERNAL
6. META-HISTORY
7. THE UNIVERSITY OF TOMORROW
8. AVATARHOOD AND HUMAN EVOLUTION
9. VALUES AND VALUE THEORIES
10. YOGA OF THE RISHIS
11. CHAMPAKLAL: LION OF LIGHT AND LOVE
12. NOLINIDA: A LOVING TRIBUTE
13. 7 STUDIES IN SRI AUROBINDO
14. INTEGRAL YOGA PSYCHOLOGY
15. FOOTNOTES TO THE FUTURE
16. TOWARDS A GLOBAL FUTURE:
    AGENDA OF THE THIRD MILLENNIUM
17. THE VEDIC EPIPHANY:
    VOL. I THE VEDIC VISION
18. VOL. II THE VEDIC ACTION
19. VOL. III THE VEDIC FULFILMENT
20. BEYOND RELIGION
21. PURUSHOTTAMA YOGA
22. THE ALCHEMY OF HER GRACE

## *Books Edited:*

1. THE FLAME OF TRUTH
2. NOLINI - ARJUNA OF OUR AGE
3. EDUCATION AND SOCIETY
4. TOWARDS ETERNITY
5. ETERNITY IS BORN



# కీ॥శే॥ ప్రొ.వి. మధుసూదన్ రెడ్డి గారు

**జన్మదినం : 25.07.1926** **నిర్యాణం : 09.12.1996**

**జన్మస్థలం : పోచంపల్లి, నల్గొండ జిల్లా**

డా॥ మధుసూదన్ రెడ్డి గారు ఫిలాసఫీ ఆచార్యులుగా ఉస్మానియా యూనివర్సిటీలో 30 సం॥రాలు పనిచేశారు. ఎన్నో దేశాలలో శ్రీ అరవిందుల గురించి ప్రసంగించారు.

ప్రొ॥ మధుసూదన్ రెడ్డి గారు, శ్రీ మాతారవిందుల భక్తుడిగా వారి సాహిత్యాధ్యయనం చేసి, వారి తత్త్వం మరియు యోగా గురించి 27 గ్రంథాలు వ్రాసారు. వారి ఆశీస్సులతో క్రింది సంస్థలను స్థాపించారు.

**మానవాధ్యయన సంస్థ**

**శ్రీ అరబిందో ఇంటర్నేషనల్ స్కూలు**

**మాతృదర్శన్ ట్రస్టు**

**ఆరోదర్శన్ ట్రస్టు**

**శ్రీ అరబిందో ఆనందమయి ట్రస్టు**

**సర్వీస్ ట్రస్టు**

శ్రీ అరబిందో ఉద్యమాన్ని విజయవంతంగా నడుపుటలో తన సర్వస్వాన్ని ధారపోసారు.

## ఆరోదర్శన్ ట్రస్టు

మానవాధ్యయన సంస్థ (Institute of Human Study) శ్రీమాత ఆశీస్సులతో కీ.శే. ప్రొ॥ వి. మధుసూదన్ రెడ్డి గారిచే 1965లో ప్రారంభించబడినది. ఈ సంస్థ ఆరోదర్శన్ ట్రస్టును 1982లో ప్రజాహిత ట్రస్టుగా ప్రారంభించినది.

ఆరోదర్శన్ ట్రస్టు యొక్క కొన్ని ముఖ్య ఆశయాలు / కార్యక్రమాలు

- శ్రీమాతారవిందుల సాహిత్యాధ్యయనము
- శ్రీమాతారవిందులు ప్రతిపాదించిన పూర్ణ విద్యావిధానంతో పాఠశాలలు నిర్వహించుట
- వృత్తి శిక్షణాకేంద్రాలు నిర్వహించుట
- పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు
- యువతీ యువకులకు ఆధ్యాత్మిక బోధన, వగైరా

యింకా వివరాలకు : ఫోన్ : 040-27098414

**Aurodarshan Trust**

*2-2-4/1, Osmania University Road,*

*Hyderabad - 500 044.*

*E-mail : ihs_hyd@yahoo.com*